అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి

- కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మకండి
- మహబూబ్‌నగర్‌లో ప్రశాంత వాతావరణం
- మంత్రి డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్
- వార్డుల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

మహబూబ్‌నగర్‌టౌన్ : మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్ : బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 13 : తెలంగాణ ఏర్పాటుకు ముందు మహబూబ్‌నగర్‌లో మత ఘర్షణలు జరిగేవని, శాంతి భద్రతల సమస్య ఏర్పడేదని, ప్రజలు అభద్రతభావంతో జీవించేవారని రాష్ట్ర ఏర్పాడిన తరువాత ప్రశాంతతకు మారు పేరుగా మహబూబ్‌నగర్ నిలిచిందని మంత్రి డాక్టర్ వీ.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో టీచర్స్ కాలనీ, లంబడితండా, షాసాబ్‌గుట్ట పరిధిలోని 19, 40, 41వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డుల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు వార్డు నాయకులు, కౌన్సిలర్లు, మహిళలు బోనాలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో మహబూబ్‌నగర్ పట్టణంలో తాగునీరు దొరకని పరిస్థితి నుంచి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పని చేసే బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని, మరోసారి లక్ష మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆకట్టుకున్న షబానా ప్రసంగం

ఎన్నికల ప్రచారానికి వచ్చిన మంత్రి కాన్వాయ్‌ని చూసి షాసాబ్‌గుట్టకు చెందిన డిగ్రీ విద్యార్థిని షబానా మంత్రి ప్రసంగిస్తున్న ఓపెన్‌టాప్ వాహనంపైకి ఎక్కింది. మహబూబ్‌నగర్‌లో జరిగిన అభివృద్ధిపై స్పష్టంగా వివరించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరింది. చక్కని విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న మంత్రికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేసింది. షబానా ప్రసంగం స్థానికులను ఎంతో ఆకట్టుకున్నది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజివెంకన్న, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గిరిధర్‌రెడ్డి, కౌన్సిలర్ షబ్బీర్, కౌన్సిలర్ షబ్బీర్, జేపీఐటీసీ అధ్యక్షుడు జాఫర్‌షా, బీఆర్ఎస్, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 13 : మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని 21వ వార్డు బీకే రెడ్డి కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పడమటి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ ప్రవీణ్‌కుమార్ టోనీ, ఆమేష్, సాయి, శివ, హర్ష సహా సుమారు వంద మంది, అలాగే హన్వాడ సర్పంచ్ రేవతిసత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీశైలం, తిరుపతయ్య, అంజీ, రమేశ్, శ్రీశైలంతో సహా 50 మంది, హన్వాడ మండలం కొనగట్టుపల్లి, గుడిమల్కాపూరం గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘం టౌన్ యూత్ ప్రెసిడెంట్ అజయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇప్పల్లి సుదర్శన్, సిద్దు, హరి, నిఖిల్, నితిన్, శివకుమార్, శంకర్, వెంకటేశ్, సహా సుమారు వంద మంది మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కారు గుర్తుకు అండగా నిలవాలి

హన్వాడ, నవంబర్ 13 : నియోజకవర్గాల్లో చేసిన అభివృద్ధిని చూసి మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అదివారం మండలంలోని పెద్దదర్‌పల్లి, పల్లెమోనికాలనీ, ఎనమిదితండా గ్రామాల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రచారం చేపట్టారు. ఎల్లబాయితండాలో గిరిజనులు ఘన స్వాగతం పలికారు. తండా చివరి నుంచి గ్రామ పంచాయతీ వరకు ఎద్దుల బండి ఎక్కి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకుల మాయమాటలను నమ్మిమోసపోవద్దని ప్రజలను కోరారు. మరోక్క సారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తాన్నారు. మండలంలోని పెద్దదర్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో పెద్దదర్‌పల్లి గ్రామ మేస్త్రీల సంఘం, హన్వాడ గ్రామానికి చెందిన యువకులు మొత్తం 70మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

చిన్నదర్‌పల్లిలో ప్రచారం చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద

ఆర్మీ విధులకు సెలవు పెట్టుకొనివచ్చాను..

మా తండాలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని ఆర్మీ డిపార్ట్‌మెంట్‌లో చైనా బండర్‌లో విధులు నిర్వహిస్తున్న వాని సెలవు పెట్టుకొని వచ్చానన్ని తండాకు చెందిన బబ్లునాయక్ అన్నారు. తండాను కోత్త గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసి ఎంతో అభివృద్ధి చేశారు. తండాలో ఉన్న ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు తప్పు ఓటు వేయాలి. మరోక్కరికీ ఓటు వేయవద్దని విజ్ఞప్తి చేశారు. నేను ఓటు వేసిన వెంట విధులకు వెళ్లిపోతానన్ని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, ఎంపీపీ బాలరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కారుణాకర్‌గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నదర్‌పల్లిలో..

గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి మరో సారి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద, కూతురు శ్రీహిత అన్నారు. సోమవారం మండలంలోని చిన్నదర్‌పల్లిలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించాలని మంత్రి కుటుంబ సభ్యులు ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పని చేసే నాయకుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ప్రతిఒక్కరూ కారుగుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించాలని కోరారు. వీరి వెంట నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, చందర్, మహిళలు పాల్గొన్నారు.

మంత్రికి సంపూర్ణ మద్దతు

మహబూబ్‌నగర్అర్బన్, నవంబర్ 13 : కాశికాపడి, ఆర్యవైశ్య సంఘాలు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కుల సంఘాలు అభివృద్ధి చెందాయని, అన్ని కుల సంఘాలాగే కాశికాపడి సంఘం భవన పునర్నిర్మాణానికి రూ.50లక్షలు, మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి రూ.20లక్షలు నిధులు, కాశికాపడి కులస్తులకు డబుల్‌బెడ్రూం ఇండ్లు మంజూరు చేశారన్నారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారం చేపట్టాకా ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో వాసవి కన్వెన్షన్ హాల్ నిర్మాణం కోసం స్థలంతో పాటు రూ.2కోట్ల నిధులు, వైశ్య హాస్టల్ కోసం రూ.25 లక్ష లు మంజూరు చేసినట్లు తెలిపారు. సోమవారం నాయీబ్రాహ్మణులు, వాల్మీకి సామాజిక వర్గం నాయకులు మాట్లాడు తూ అభివృద్ధిలో మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, బీసీ కులాలకు అండగా నిలిచిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్‌కే ఎమ్మార్పీఎస్ మద్దతు..

మాదిగలకు అండగా నిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వానికే మా మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం న్యూటౌన్ బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వార్థ రాజకీయల కోసమే మంద కృష్ణ మాదిగా విశ్వరూప సభ నిర్వహించడం.. అందుకు ప్రధాని నరేంద్ర మోడీ హాజరవడం ఇది ఒక డ్రామ అని వారు ఖండించారు. ప్రధాని ఉపన్యాసంలో ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఊసే ఎత్తలేదని రాజకీయ ఉపన్యాసం ఇచ్చి వెనుదిరిగారన్నారు. మాదిగలకు అండగా నిలిచిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గెలుపు కోసం పనిచేసి లక్షకు పైగా ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో కాశికాపడి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కైలాశ్, విజయ్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వర్, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహ్మదాబాద్‌లో కాంగ్రెస్‌కు భారీ షాక్



ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ సత్యమ్మ

మహ్మదాబాద్, నవంబర్ 13 : మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఆదివారం మండలంలోని గాధిర్యాల్‌లో మాజీ ఎంపీటీసీ సత్యమ్మతో పాటు కార్యకర్తలు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దేశాయిపల్లి ఎక్స్‌రోడ్డులో పార్టీ కార్యాలయంలో కంచన్‌పల్లి గ్రామానికి చెందిన 60 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. మండల కేంద్రంలో పలువురు కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన యువకులు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. గండీడ్ మండలంలో బల్సూర్ గొండ, రెడ్డిపల్లి గ్రామాల నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, డైరెక్టర్ అశోక్‌గౌడ్, సర్పంచులు వెంకట్ రాంరెడ్డి, అంజిలయ్య, రాఘవేందర్, పార్వతమ్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యానాయక్, భిక్షపతి, నాయకులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ విజేతగా మహబూబ్‌నగర్, వరంగల్

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 13 : జిల్లా కేంద్రంలోని ప్రధాన స్టేడియంలో స్కూల్‌గేమ్స్ ఫేడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అండర్-19 బాల, బాలికల హ్యాండ్‌బాల్ టోర్నీ ముగిసింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బాలుర విభాగంలో మహబూబ్‌నగర్ జట్టు 22-12తో కరీనంనగర్‌పై గెలిచి చాంపియన్‌నిలువగా, కరీంనగర్ జట్టు రన్నర్‌గా నిలిచింది. బాలికల విభాగంలో వరంగల్ జట్టు 11-04తో మహబూబ్‌నగర్‌పై గెలిచి చాంపియన్‌గా నిలువగా, మహబూబ్‌నగర్ జట్టు రన్నర్‌గా నిలిచింది. విజేతలకు రిటైర్డ్ స్పోర్ట్స్ ఆఫీసర్ రమేశ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అండర్-19 ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పాపిరెడ్డి, టోర్నీ ఆర్గనైజర్ జీయావుద్దీన్, అహ్మద్‌హుస్సేన్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రమేశ్‌బాబు పాల్గొన్నారు.

అదేవిధంగా జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో రాష్ట్రస్థాయి అండర్-19 బాస్కెట్ బాల్ టోర్నీలో ముగిసింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బాలుర విభాగంలో రంగారెడ్డి జట్టు 35-23 స్కోర్ తేడాతో వరంగల్‌పై, బాలికల విభాగంలో రంగారెడ్డి జట్టు ఖమ్మంపై 36-16 స్కోర్ తేడాతో గెలిచిన బాల, బాలికల జట్లు చాంపియన్‌గా నిలిచాయి. బాలుర విభాగంలో వరంగల్, బాలికల విభాగంలో ఖమ్మం జట్టు రన్నర్ నిలిచాయి. బాల, బాలికల విభాగంలో హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచాయి. విజేతలకు ఎస్‌జీఎఫ్ అండర్-19 సెక్రటరీ పాపిరెడ్డి, అండర్-17 సెక్రటరీ రమేశ్‌బాబు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో టోర్నీ పరిశీలకులు గోవర్ధన్‌రెడ్డి, కోచ్ ఖలీల్, ముకుర్రం, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.

Cont. 7799955358, 7799955357

NT-MBNR

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

PLOT FOR SALE

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.

NT-314453

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794